కొత్త సీరియల్ ప్రారంభం

వి.యస్.రావ్




గోడ గడియారం గంటలు కొట్టడం ప్రారంభమయింది.

కరుణాకర్ ఉలిక్కిపడి తలెత్తి చూశాడు.

పదకొండు గంటలు!

చదువుతూన్న ఇండియన్ పీనల్ కోడ్ సంపుటాన్ని బల్లమధ్యకి తోసి, అలసటగా లేచి నిలబడ్డాడు. ఒళ్ళు విరుచుకుంటూ, మంచంమీద పడుకున్న భార్యవేపు చూశాడు.

నర్మద వొత్తిగిలి పడుకుని, పసిపాపలా నిద్రిస్తోంది. పసిపాప.... కరుణాకర్ ఉబ్బెత్తుగా వున్న ఆమె పొట్టని ప్రేమగా చూశాడు. త్వరలో నర్మద తనకి కొడుకుని బహూకరిస్తుంది.

తనకి తప్పకుండా బాబే పుడతాడని నర్మద చాలా సార్లు అంది. తన గర్భంలో యే శిశువు పెరుగుతుందో

ఆడదానికి అంతర్గతంగా తెలుసని నర్మద ఆవేశంతో వాదిస్తుంది!

చిరునవ్వుతో భార్యను చూస్తూ మంచం దగ్గరగా కదిలాడతను. కూచోబోతూ ఆగాడు. తనామెకి హార్లిక్స్ ఇవ్వడం మరిచిపోయాడు.

ప్రతిరోజూ పడుకోబోయేముందు ఆమెకి హార్లిక్స్ ఇమ్మన్నాడు డాక్టరు. కానీ ఈమధ్య నర్మదకి హార్లిక్స్ యెందుకో సరిపడ్డం లేదు. నెల తప్పాక ఆడాళ్ళ రుచులు మారిపోతాయి! తనే బలవంతంగా ఆమెచేత హార్లిక్స్ తాగిస్తున్నాడు. నర్మద ఈ పూటా సరిగ్గా భోంచేయలేదు. హార్లిక్స్ తాగించాలి. తెల్లారితే వేవిళ్ళతో ఇంకా నీరసంగా అయిపోతుంది.

కరుణాకర్ పడగ్గదిలోంచి హాల్లోకి ప్రవేశించాడు. ఫ్లోరసెంట్ ట్యూబ్ వెలుగుతూనే వుంది. లైటు తీసేయడం మరిచిపోయింది నర్మద. కరుణాకర్ వంటగదిలోకి ప్రవేశించి తలుపు పక్కనే వున్న స్విచ్ నొక్కాడు.

డైనింగ్ టేబుల్ మీద ఫ్లాస్కు బోర్లించిన లోటా వున్నాయి. షెల్ఫ్ లోంచి పంచదార డబ్బానీ, హార్లిక్స్ బాటిల్ నీ తీసి డైనింగ్ టేబుల్ మీద పెట్టాడతను. లోటాలోకి ఫ్లాస్కులోంచి పాలు పోశాడు. హార్లిక్స్ బాటిల్ అందుకున్నాడు.

ఏదో చప్పుడు. ఎవరో తలుపుని బాదుతున్నారు. మూత తీసిన హార్లిక్స్ బాటిల్ని అప్రయత్నంగా టేబుల్ మీద పెట్టాడు. పెద్దగా చప్పుడవుతే నర్మద దడుసుకుంటుంది. అతను జోరుగా హాల్లోకి నడిచాడు. తలుపు మీద ఇంకా చప్పుడవుతూనే వుంది.

ఇంత రాత్రివేళ తనకోసం యెవరొచ్చారు? ఆలోచిస్తూ అతను గుమ్మంవైపు అడుగులేశాడు. తలుపుతట్టడం ఆగింది. గొళ్ళెంలాగి, తలుపు తెరిచాడతను. బైటంతా చీకటిగా వుంది. ఈకోజెంగులో వీధిదీపాలు వెలగడం లేదు.

గుమ్మం ముందు, వరండాలో ఎవ్వరూ లేరు. ఆశ్చర్యపోతూ తలుపు పక్కనే వున్న స్విచ్చి నొక్కాడతను. వరండాలో లైటు వెలిగింది. కరుణాకర్ వరండాలోకి అడుగులేశాడు....

*　　　*　　　*

పెరటి తలుపు తోసుకుంటూ ఆ వ్యక్తి, చప్పుడు చేయకుండా లోపలికి జరిగాడు. మూడు గంటల క్రితం, యాభై రూపాయల ఖర్చుతో తను తీయించిన గొళ్ళేన్ని మళ్ళీ యెవరూ బిగించనందుకు సంతోషిస్తూ నడవమ్మట నడుస్తూ, మెరుపులా వంట గదిలోకి దూరాడు.

తను కంగారుపడాల్సిన అవసరంలేదు. తన పని పూర్తయ్యేదాకా యేదో శబ్దం అతన్ని వరండాలోనే ఉంచేస్తుంది! తనలో నవ్వుకుంటూ డైనింగ్ టేబుల్ ముందు ఆగాడతను.

పాంటుజేబులోంచీ అతని చెయ్యి ఇవతలికి వచ్చింది. లోటలోని పాలని తృప్తికరంగా చూస్తూ, చేతిలోని కవర్లో వున్న పౌడర్ని జాగ్రత్తగా పాలలోకి వేశాడు. అతని చెయ్యి మళ్ళీ పాంటుజేబులోకి వెళ్ళింది. ఖాళీ కవర్ని జేబులో వదిలేసి, తళతళ మెరుస్తున్న చాకుని ఇవతలికి తీశాడతను.

చాకుని చెంచాలా ఉపయోగిస్తూ, పాలని బాగా కలియబెట్టాడు. పౌడరు పాలలో కరిగి మాయమైంది.

ఎడంచేతిలో వున్న గడ్డపీలికతో చాకుని తుడిచే
ాడు. మెల్లగా వెనక్కి తిరిగి చెవులు రిక్కించాడు.
గాకుని వేళ్ళమధ్య వేళ్ళాడేలా పట్టుకుని, గుమ్మం సమీ
ంచి హాల్లోకి తొంగిచూశాడు. వీధి తలుపు తెరిచేవుంది,
వ్వుకుంటూ అతను పిల్లిలా కదిలాడు.

నాలుగంగల్లో నడవను చేరుకున్నాడు. పెరటి గుమ్మం
మీపించి, ద్వారబంధానికి బిగించిన కొక్కెంలోకి లాగే
ళ్ళైని పూర్తిగా ముందుకి తోసి, తన వెనకే తలుపుని
ూస్తూ పెరట్లోకి, చీకట్లోకి చేరుకున్నాడు.

ఊపిరి బిగబట్టి, చెవులు రిక్కించి, పెరట్లో మోడు
ెట్టులా నిలబడిపోయాడు. అవాంఛితమైనదేదైనా జరి
తే, ఎదుర్కోడానికి అతని చేతిలోని కత్తి తయారుగా
ంది....

• • •

వరండా ఈ కొసనుంచీ ఆ కొసదాకా అడుగులేసి,
టూ ఇటూ చూసి, ఎవ్వరూ లేరని నిర్ధారణ చేసుకున్న
రత్నాకర్ గుమ్మందాటి హాల్లోకి ప్రవేశించాడు. ఎవ్వరూ
ు! తలుపు చప్పుడైంది. ఎందుకు? ఎవరో తట్టితే గానీ
లుపు చప్పుడు కాదు! ఆలోచిస్తూ వరండా లైటు
ర్పేసి, తలుపు మూసి గొళ్ళెం పెట్టేశాడు.

కడివైపున చిన్నగా చప్పుడైంది.

చటాలున అతని దృష్టి కిటికీవైపు మళ్ళింది.

చిరత బిగించని కిటికీ తలుపు గాలికి కదిలింది.
రత్నాకర్ నవ్వుకుంటూ వెళ్ళి కిటికీ రెక్కను మూసి,
రతని తిప్పేశాడు.

గాలికి కదులుతూ కిటికీ తలుపు చేసిన శబ్దాన్ని తలుపు
ట్టిన చప్పుడుగా తను ఊహించుకున్నాడా? తేలిగ్గా

నిట్టూరుస్తూ అతను చకచకా నడుస్తూ వంట గదివేపు వెళ్ళాడు.

అప్రయత్నంగా అతని చూపులు నడవ అవతల వున్న పెరటి తలుపుమీద పడ్డాయి. గొళ్ళెం పూర్తిగా తోయ బడింది. కానీ, కొక్కెంలో దూరకుండా ఇవతలివైపే వుంది!

నర్మద తలుపుని పూర్తిగా తోయకుండా, గొళ్ళెం లాగేసినట్టుంది. పెరటి తలుపు గాలి తాకిడికి ద్వార బంధాన్ని కొట్టుకుంటూ చప్పుడు చేసి వుంటుంది. ఏదో ఆలోచనలో వున్న తను, సహజంగా యెవరో వీధి తలుపుల్ని తట్టుతున్నారని అపోహపడ్డాడు!

కరుణాకర్ గొళ్ళెన్ని వెనక్కిలాగి, తలుపుని బలంగా తోసి, కొక్కెంలో దూరేలా గొళ్ళెన్ని ముందుకి తోశాడు. తలుపుని లాగిమూసి, వంటగదిలోకి ప్రవేశించాడు. పాలలోకి పంచదారా, హార్లిక్సూ వేసి, చెంచాతో బాగా కలిపాడు. గ్లాసుని తీసుకుని, లైటు తీసేసి, హాల్లోకి నడిచాడు. హాల్లోని లైటునీ ఆర్పేసి పడక గదిలోకి వెళ్ళాడు.

మంచంమీద కూచుని, నర్మద నుదుటిమీద అరచేత్తో నిమిరాడు. నునుపుదేరిన బుగ్గలు మాగిన జామపళ్ళలా మెరుస్తున్నాయి. ఎర్రటి పెదవులు కొద్దిగా ఉబ్బినట్టున్నాయి. గర్భం నర్మద సౌందర్యాన్ని హెచ్చుచేస్తోంది.

“నర్మదా....” అతని పిలుపులో అనురాగం పలికింది, నర్మద కదల్లేదు. అతని అరచెయ్యి ఆమె బుగ్గల్ని అదిమింది. మగత—నిద్రలో ఉన్న నర్మద మూలిగింది, కరుణాకర్ ఆమె జుట్టు నిమిరాడు.